


# రక్తం మరకలున్న వందనోట్లు

పెద్దింటి అశోక్ కుమార్

అప్పుడు గుర్తుకచ్చింది మమతకు. 'అయ్యో! నా మతి పాడు గానూ ఏమనుకున్నాడో ఏమో!' అనుకుంది. ఇనుపకుర్చీని సర్ది కొంగుతో దులిపి ''అన్నా... నువ్వా... నేను గుర్తువడుతలేను దా...దా.... కూసో,....'' అన్నది ఆగమాంగా...

ఎప్పుడో చూసినట్టు గంగరాజుకి గూడా గుర్తుకొచ్చింది. '' అరే ! నువ్వావోయ్ కేశవులూ.... దా...దా... ఎప్పుడో లగ్గంల చూసిన నువ్వ నిండుగైతివి. మేము ఎండుకుపోతిమి. ఎట్ట గుర్తుపట్టత్తది'' అన్నడు నవ్వుకుంట.

కేశవులు నవ్వుకుంట వచ్చి కుర్చీ మీద కూసుంటూ ''లగ్గం లెందుకు...యాడాది కింద తుక్కపల్లె పంచాదిల కలువలేదా....'' అన్నాడు.

మమత చాయ తేవడానికి లోపలికి పోయింది. గంగరాజు కేశవులు పక్కనే కూసుంటూ '' ఔనౌను... చెరో ఆకు పట్టుకొని ఈదుల్లకు పోలేదా.... అప్పుడు కట్టెపుల్లలెక్క నూకుతే నూరు జాగల్ల పడేతట్టు వుందువు. ఇప్పుడు నీటి బుగ్గలెక్క అయినవు. సంపాదన మంచిగనే ఉన్నట్టుంది.'' అన్నాడు.

కేశవులు కుర్చీలో ఒరిగి నంగి నంగిగా నవ్వుతూ ''ఏదో మీ దయ బావా. పొద్దు మాపు పొట్టకు తుట్టిలేకుంట బతుకుతున్న''



**కొ**త్తగా వచ్చిన మనిషిని గుర్తు పట్టీ పట్టనట్టు చూసిండు గంగరాజు. అలికిడికి అతని భార్య బయటకు వచ్చింది. కొత్త మనిసిని ఆమె కూడా గుర్తుపట్టలేదు. ఈ సంగతి కొత్త మనిషికి తెలిసిపోయింది.

''ఆ.... నన్ను గుర్తుపడుతలేరా.... మమతా... నేను కేశవులను. మాది సొక్కన్నపేట.'' కొత్త మనిషి చెప్పిండు.

ఎవుసం పొడుగాను బావా... చేసినన్ని రోజులు లోపలికే గానీ పైకిరాలే... పుట్టెడు పైసలు భూమిలవోసి బోరు పొక్కలేత్తే పుట్టెడు బాకీలయినయిగానీ నీళ్ల సుక్కరాలే! ఇట్లగాదు అట్లగాదని ఎడ్ల బారంల దిగిన. రెండేడ్లాయె. బాకీలు తీరినయి. నాలుగు పైసలు చేతుల ఆడుతున్నాయి. మొన్ననే సిద్దిపేట్ల ప్లాటుగొన్న. ఏం జేత్తున్నావు బావా... ఎవుసమేనా....?

అన్నడు.

"ఏం జెత్తన్నవోయ్... ఎవుసమేనా....?'' గంగరాజు అడిగిండు.

"ఎవుసం పొడుగాను బావా... చేసినన్ని రోజులు లోపలికే గానీ పైకిరాలే... పుట్టెడుపైసలు భూమిలవోసి బోరు పొక్కలేత్తే పుట్టెడు బాకీలయినయిగానీ నీళ్ల సుక్కరాలే! ఇట్లగాదు అట్లగాదని ఎడ్ల బారంల దిగిన. రెండేడ్లాయె. బాకీలు తీరినయి. నాలుగు పైసలు చేతుల ఆడుతున్నాయి. మొన్ననే సిద్దిపేట్ల ప్లాటుగొన్న. ఏం జేత్తున్నావు బావా... ఎవుసమేనా....?'' కేశవులు అడిగిండు.

అప్పుడే చాయ గిలాసతో బయటకొచ్చింది మమత. భర్త కంటే ముందే " ఎవుసం పాడైందన్నా.... ఎద్దులేదు ఎవుసం లేదు. భూమ్మీద నీళ్ల సుక్క లేకపోయె... ఏదన్నా దందా జెయ్యాలె.... '' అంటూ చాయగలాసు, మంచినీళ్లను అందించింది. "ఏం దందా చెయ్యత్తదన్నా....చేతుల నాలుగు పైసలుంటేనే దందా...'' అన్నది దిగులుగా.

నీళ్లు తాగి చాయ గిలాసను అందుకుంటూ "పైసలు లేకుంట గూడా దందా చెయ్యచ్చు చెల్లే... తెలివి గావాలె. తెగారముండాలె మాట మాట్లాడరావాలె. నేనైతే దందల దిగిన్నాడు ఐదు పైసలు చేతుల లెవ్వు.. మాట మీదనే పదివెయిల ఎడ్లు బ్యారం జేసిన. తెల్లారె అంగట్ల పదకొండు వెయిలకు అమ్మిన అట్ల నాలుగు అంగళ్లు తిరిగిన. నలుగురు బ్యారగాళ్లను కట్టుకున్న. కిస్మత్ గూడా సాతిచ్చిందనుకో...'' అన్నాడు కేశవులు.

గంగరాజు కేశవులు మాటలు చిత్రంగా వింటున్నడు. అతడు చెబుతున్న లెక్కలు వింటుంటే పైస సంపాయించుడు ఇంత తేలికనా అనిపించింది. ' ఈ పని నేనూ చెయ్యచ్చు... పైగా ఎడ్ల గురించి నాకు బాగా తెలుసు. దేనికెంత ధర వుంటుందో కచ్చితంగా చెప్పత'' అనుకున్నాడు.

కేశవులు చాయ తాగి గిలస కిందపెట్టి " ఇప్పుడు ప్లాట్ల బిజినెస్‌లకు దిగుతున్న. అది ఇంకా లాభం. అంగడి తిరుగుడుండది. బ్యారం చేసుడుండది. పెట్టుబడి కూడా ఉండది. భయానా ఇచ్చి అప్పుడు ఇంకో పార్టీకి అమ్మి పైసలు అటు గట్టుడు అంతే!'' అన్నడు.

గంగరాజు నవ్వుకుంట "ఔ... నిజమే... మా ఊర్లె గూడా ఇద్దరు ముగ్గురు ఇదే దందా మీదున్నరు. ఎడ్లకు మ్యాత ఏసుడు అంగడి తిరుగుడు ఉంటది. ప్లాట్లకేముంటది. నీళ్లు తాగేదా...! గడ్డి మేసేదా...!'' అన్నాడు గంగరాజు.

అప్పటికి పది దాటింది. తిండియల్ల అందునా వద్దా.... అందునా వద్దా.... అని తనలో తాను మసులుకొని మసులు కొని "అన్నా... తిందువు దా....'' అన్నది మమత. ఆ మాట అంటున్నప్పుడు ఎంత లగాయించి అన్నా.... గొంతు తగ్గిపోయింది. కొద్దిగా బిడియం అనిపించింది.

వద్దు...చెల్లే....తినేవచ్చిన. ఇక్కడ తాడ్వాయి మల్లయ్య దగ్గర ఎడ్లు ఉన్నయంటే వచ్చిన. నేను దుబ్బాక అంగడికి పోతున్న. తొవ్వల ఒక బ్యారకాడు కలిసి చెప్పిండు. మాలు మంచిగనే ఉందట గనీ... బ్యారం గిట్టనిత్తలేడట. ఓ సారి కొట్టి సూత్తమని'' అన్నాడు కేశవులు.

మమత కొద్దిగా కుదుట పడ్డది. నిజానికి ఇంట్లో సామాన్లు నిండుకున్నయి. రాళ్ల గుట్ట బ్రోకరు ఇచ్చిన ఐదువందలున్నయి. నిన్ననే వంద తీసి సామాన్లు తెద్దామనుకుంది. అరిచేతులకు కారిన రక్తం యాది కచ్చి మానుకుంది. వాటిని ఖర్చు చెయ్యాలంటే మనసు ఒప్పలేదు. రెండు రోజుల నుంచి జరంతో ఉన్నా మందులు కొనాలనిపించలేదు.

గంగరాజు ఎడ్ల బ్యారం గురించే ఆలోచిస్తండు. కేశవులు మల్లయ్య పేరు జెప్పగనే ముక్కిరిసిండు. " వాడా... అబ్బో... రోకలి బండకు నారలుదీత్తడు. బ్యారం కుదరనియ్యడు నెల రోజుల నుంచి బ్యారగాళ్లు తిరిగిపోతనే ఉన్నారు'' అన్నడు.

"సూద్దాం... ఇత్తె ఇచ్చె... లేకుంటే లేదు. అట్ల పొయ్యస్త. బ్యారం కుదిరితే వత్త లేకుంటే అట్లనే పోత'' అంటూ బయటకు నడిచిండు కేశవులు.

మమత ఇంకోసారి 'తినిపోయే' అన్నది. గంగరాజు అదేమాటన్నడు. కేశవులు వద్దన్నడు. బ్యారం కుదిరితే వత్తనని ఇంకోసారి గుర్తు జేసి పోయిండు.

కేశవులు ఎల్లిపోయినంక ఇద్దరూ అతని గురించే మాట్లాడుకున్నారు.

"ఎట్లుండె... ఎట్టయిండు... మా అమ్మమ్మ సొక్కన్నపేటనే గదా! ఒకసారి పోయినప్పుడు బాకీలోళ్లు ఇల్లుకు తాళమేసిండ్రు. నాలుగు ఎకరాల భూమి ఉన్నట్టేగనీ పుట్టెడు అప్పులుండే. పెండ్లామైతే తవ్వెడు, సోలెడని ఎప్పుడూ చేపోయి అడుగుతుండె.'' మమత అంది.

గంగరాజు దవుడలు సప్పరిత్తూ "కిస్మత్ గావాలె... ఎన్నడు రాశికచ్చేదుంటే ఆనాడు రాశికత్తం. పుట్టెడు అందెంల బొర్రిన అండెంతనే అంటుతది'' అన్నడు.

"ఏమన్నా గానీ .... న శివనారాయణ... మనం గూడా ఎడ్ల బ్యారం చేద్దాం. పొట్టకు దేవుకున్నా సరే! గుట్టపనికన్నా నయం గదా!'' మమత అన్నది. అట్ల అంటున్నప్పుడు కండల్ల తడి మెరిసింది. రెండు అరచేతులను చూసుకుంది. అవి పుండ్లయినయి.

గుట్టపని మాట వింటేనే గంగరాజుకు గుండెదడేలు మంటది. ఆత్మను సంపుకొని కైకిలిపోవుడే. తకిలీబనుకుంటూ అక్కడి పని మరీ తకిలీబయింది. గ్రానైట్ డ్రిల్లింగుకు చేతులు పుండ్లయినయి. ఐదు రోజులకే జరం బుట్టింది. బ్రోకర్ ఎంత కమాయిస్తడో తెలువది గనీ జంటకు వంద ఇస్తరు. ట్రాక్టర్ మీద తీసుకుపోయి తీసుకువస్తరు.

బ్యారం జేసుడు గూడా మాటలు చెప్పినంత తేలిక కాదని తెలుసు గంగరాజుకు. అయినా భార్య తృప్తి కోసం సరే చేద్దాం అన్నాడు.

గుట్టపని తప్పిందని బతుకు తెరువు దొరికిందని సంబర పడిపోయింది మమత. ఎడ్ల బ్యారంతో జీవితాన్ని అల్లుకున్నది. పని నుంచి పనికి మారుడు. మారినప్పుడల్లా ఆ పని చుట్టూ జీవితాన్ని అల్లుకునుడు ఆమెకు కొత్త కాదు. వ్యవసాయం నుంచి తోటల గుత్తకి అటు నుంచి పనికి బియ్యానికి, దాన్నుంచి కూలీపనికి, ఇప్పుడు ఎడ్ల బ్యారానికి.... ఆశ మార్పుమార్పూకూ జీవితాన్ని అల్లకునేలా చేస్తుంది ఆమెకు.

అప్పుడే బయట టాక్టర్ చప్పుడు. బ్రోకర కేక

గంగరాజు కదల బోతుంటే మమత ఆపింది. తలుపు సందుల నుంచి బయటకు చూసింది. టాక్టర్‌లో అంతా కొత్త మొఖాలే. ఎర్రటి ఎండల రోజులు కూలీ జేత్తే నాలుగు రోజులు జరమచ్చి పంటున్నరు.

"ఉపాసమున్నా పందాం గనీ.... గుట్టపని వద్దు. పాణం నష్టం పైస నష్టం. వెయిలకు వెయిలు దవాఖానల పెట్టాలె...'' అని భర్తకు ఎదురుతిరిగింది మమత. వాకిట్లకచ్చి "వత్తలేం.... వత్తలేం... జరాలచ్చినయి.'' అన్నది బ్రోకర్‌తో.

"ఇద్దరు ఇంట్ల కూసుండి....'' బ్రోకర్ ఓ బూతు మాటన్నడు. టాక్టర్ కదిలింది. ఇన్నేండ్ల ఎవుసం జేత్తే చేతులు కాయలు గాసినయి గనీ పండ్లు పండలే! ఈ కంకర డ్రిల్లింగ్ పైకెల్లినప్పటి నుంచి చేతులు పుండ్లు పుట్టి పురుగులు పడవట్టె.... పోకపోతే పూట గడవదాయె'' కండ్ల నీళ్లు దీసుకున్నడు గంగరాజు.

"ఏడ్వుడెందుకు... ఎడ్ల బ్యారం జేద్దాం జరాగు.... కేశవులన్నను బతిలాడి ఎంటపట్టిత్త'' మమత అన్నది.

వాకిట్ల ఎడ్ల అలికిడికి ఇద్దరు తేరుకున్నరు. మమత వాకిట్లకు తొంగి చూసి "అగో... కేశవులన్న...నూరేండ్లు బతుకుతడు. యాదికే ఉన్నడు'' అన్నది.

గంగరాజు వాకిట్లకు తొంగి చూసి "ఏమో అనుకున్న దండోడే! ఎడ్లను కొట్టుకునే వచ్చిండు.'' అన్నడు.

"తిండియాల్లయింది. తినిపొమ్మందాం....'' అంటూ సంచిని వందనోటును గంగరాజుకిచ్చింది. ఇస్తున్నప్పుడు మమత చేతులు వణికాయి. కండ్లల్ల బాధ తొక్కులాడింది.

సంచిని అందుకుంటూ వందనోటు మీదున్న రక్తం మరకను చూసిండు గంగరాజు. రక్తం ముద్ద లెక్క ఉన్న భార్య చేయి గుర్తుకచ్చింది. దాన్ని ఖర్చు చెయ్యాలంటే మనసు ఒప్పతలేదు. ప్రపంచంలో అన్నింటి కంటే విలువైన వస్తువు అదొక్కటే అనిపిస్తంది...

కదుల లేక కదుల లేక కదిలి గిరిగిరి బ్యారమాడి సామాన్లు తెచ్చిండు. గంగరాజు. ఇంటెనకనుంచే సామాన్లు అందుకుంది మమత. మామూలుగనే ఇంటి ముందటి కచ్చిండు గంగరాజు. కేశవులు ఎడ్లను పునుకుతూ తోలుకు పట్టిన గోమారును పీకుతండు.

''అరే... బ్యారం జెట్టన కుదిరిందోయ్.... నువ్వు ఉత్తోనివిగాదు. మల్లయ్యను ఎట్ల కరిగిత్తివి....'' గంగరాజు అన్నడు కేశవులతో.

కేశవులు నవ్వుతూ ''పది అటూ ఇటూ...రెండు మాటలల్ల బ్యారం గావాలె నాకు నానబెట్టుడు సాగదీసుడు నడువది. పద్దెనిమిది చెప్పిండు. పదిహేనుకు బ్యారమయింది.....''చెప్పుకపోతండు.

రేటు వినంగనే గంగరాజు పాణం దస్సుమంది. ''ఆ... పొసంగంల పడ్డవోయ్ బామ్మర్దీ..పన్నెండు పదమూడుకు వాజేబు'' అని ఎద్దు నోట్లో చెయ్యి పెట్టి దౌడపండ్లను లెక్కవెట్టి '' ఎద్దు నీరుమీదుంది. రెండు అంగళ్ల తిరిగితే గుంజుకపోతది'' అన్నడు.

అప్పుడే మల్లయ్య వచ్చిండు. గంగరాజు మాటలు ఆపిండు. కేశవులు మల్లయ్యను చూసి ''ఆ... మామా...దా....దా.... దెంకపోయిన్ననుకున్నవా....? ఆగమాగాన ఉరికత్తన్నవు''అన్నడు.

''వరుస జెట్టన్నే కలుపుకున్నవు....'' గంగరాజు నవ్విండు.

గోషి ఎగజెక్కుకుని గసెంటుకుంటూవచ్చి అరుగుమీద కూసున్నడు మల్లయ్య. కూసుంటూ ''భయానా అడిగిత్త రమ్మని నువ్వే అంటివి'' అన్నడు.

కేశవులు గంగరాజు దిక్కు తిరిగి ''బావా... ఓ ఐదారు వందలుంటెయ్యి . భయాన ఇత్త.. ఇంట్ల ఐదారు వెయిలదాకా ఉండె. సూడుసూడు మంట జేబుల ఐదు కొత్తలు లెవ్వు. టయానికి బస్సు కనపడితే ఎక్కిన. ఇటు వత్తననుకోలేదు. అయినా పైస ముఖం ఎవడు జూసిండు మాట మీద నిలవడాలె గనీ...''అన్నాడు.

గంగరాజు ఇంట్లకు పోయిండు. చాలా సేపటికి నాలుగు నోట్లతో వచ్చిండు. ''ఇంతనే ఉన్నాయి. నిన్న మొన్న రెండు మూడు వెయిలుండె. ఇట్లనే బదులు తీసుకుపోయిండ్రు.'' అని నాలుగు వందలిచ్చిండు.

నాలుగువందలు భయాన మీద పదిహేను వెయిల ఎడ్లు కొట్టియ్యనన్నడు మల్లయ్య. కేశవులు ఒప్పిస్తున్నట్లు '' నీకెందుకు మామా.... ఇయ్యాల్ల సోమారం గదా! మల్లా సోమారం నాడు పైసలు గడుత. నాది మాట మీది బ్యారమే! నువ్వు ఇయ్యాల్ల కొత్తగా అమ్ముతున్నవు గనీ.... నేను ఇయ్యాల కొత్తగ బ్యారం జేత్తన్నానా...?''అన్నడు.

మల్లయ్య మెత్తవడలేదు. నోట్లు చేతులనే ఉన్నయి. ఇంకా అనుమానంగానే సూత్తున్నడు. అది గ్రహించి కేశవులు కోపంగా '' నేను పరాఊరోన్ని సరే! మా బావ ఊర్లెనే ఉంటడు గదా! ఆయిన మీదన్న నమ్మకంవుంటే కొట్టియ్యి. లేకుంటే లేదు. రెండే ముచ్చట్లు'' అన్నడు.

మల్లయ్య ఎనకా ముందు తొక్కుకుని గంగరాజు దిక్కు చూసిండు. గంగరాజు భరోసా ఇచ్చిండు. నాలుగువందలు జేబుల వెట్టుకొని మల్లయ్య ఇంటికి పోయిండు.

''ఓర్నీయవ్వ... పిచ్చకుంట్ల పదిగేను వెయిలకు వీడు ఇంత ఇది జేత్తండు. నాలుగు వందల భయానా సాలదట. ఒక్కొక్కనాడు బీడి కట్ట భయాన మీదనే లారీ నిండ ఆవులు బ్యారం చేసు కత్త. పైసలే ఇయ్యాలె. బ్యారమేకుదురాలె అంటే నడుత్తదా...పైస మొఖం సూడనోళ్లతో గిట్లనే ఉంటది.'' అంటూ లోపలికి నడిచిండు కేశవులు.

''వాని గుణం నీకు తెలువది. పైసవోతే పాణం వోతది. నేను ఉన్ననని నమ్మిండు. లేకుంటే పైస తక్కువిచ్చినా ఇదువకపోవు.'' గంగరాజు అన్నాడు గొప్పగా.

అన్నం తిని ట్రాలీ ఆటో మాట్లాడుకున్నడు కేశవులు ఎడ్లను ఆటోలో ఎక్కించుకొని పోయిండు.

మమతకు మాట ఆగుతలేదు. ఆటో కదులంగనే ''సూసినవా.... మాట మీదనే బ్యారం జేసె. ఐదు పైసలు పెట్టిండా....రేపు వెయ్యోరెండు వెయిలో తీత్తడు.... ఇకమాతు గావాలె.. పని జేసిన పది మంది బతికితే ఇకమాతుతోని ఇరువైమంది బతుకుతరు'' అన్నది.

గంగరాజు మాట్లాడలేదు. పదిహేనువెయిలు కుదురని బ్యారమని అతని నమ్మకం. ఇంత తెలిసినోడు... అంత ఎక్కువ ధర ఎట్లపెట్టె? అనుకుంటుండు. అదే సంగతి చెప్పితే మమత దెప్పుతదని తెలుసు. అందుకే మౌనంగా తలూపిండు.

''మల్లవారం వత్తడు గదా?... మెల్లగ ఎంటవడిపో... రెండుమూడు అంగళ్ల తిరిగితే పట్టు దొరుకుతది. చిన్నగా బ్యారం మెదలువెడుదాం. ఎద్దుకు దోసా మిగిలినా సాలు. ఈ కంకర పని మననుంచి కాదు....'' మమత చెప్పింది.

ఏదో ఆసర దొరికినట్టయింది గంగరాజుకు. బండలను తొలిచిపొడిచిందానికంటే నయం గదా! జబ్బలు పుండ్లయితున్నయి అనుకున్నడు. ఊర్లె ఎడ్లు అమ్మేది, కొన్నవి ఎవరి దగ్గర ఉన్నవి తెలుసుకోవాలనుకున్నడు.

కేశవులు మీద ఆశతోనే మమతకు పొద్దుగూకింది. తెల్లరింది. వారం దాటింది. వత్తనన్న కేశవులు రాలేదు. జాడలేదు. పత్తలేదు. గంగరాజుకు వణుకు పుట్టింది. ''మల్లయ్య మంచోడు గాదు. వచ్చి ఇంటి మీదనే కూసుంటడు. ఎట్లా... వీడురాకపాయే....అనుకున్నడు. అనుకున్నట్టే అయింది.

''ఏంరా గంగరాజు... మీ బామ్మర్ది ఎటువాయె... వట్టి దలాల్‌గాడున్నట్టుంది. నేను నీ ముఖం జూసి ఇచ్చినగనీ లేకుంటే అడుగు జరుగనియ్యక పోదుంటిని. తాత కొడుకును'' అంటూవచ్చిండు మల్లయ్య.

గంగరాజు పాణం దస్సుమంది. ''మా కాస బామ్మర్ది కాడు మల్లన్న... దూరం సుట్టం పొరుగు. మేము పోయినోళ్లం గాదు. వాడువచ్చినోడు గాదు. మొన్న వచ్చుడే వచ్చుడు.'' తప్పించుకుందామని అన్నడు.

అది మల్లయ్య గ్రహించిండు. పైస మందం గూడ జారిపోకుంట పట్టు బిగిస్తూ ''వాడు వచ్చిండో

సంచిని అందుకుంటూ వంద నోటు మీదున్న రక్తం మరకను చూసిండు గంగరాజు. రక్తం ముద్దలెక్క ఉన్న భార్య చేయి గుర్తుకచ్చింది. దాన్ని ఖర్చు చెయ్యాలంటే మనసు ఒప్పత లేదు. ప్రపంచంలో అన్నింటి కంటే విలువైన వస్తువు అదొక్కటే అనిపిస్తంది...
కదుల లేక కదుల లేక కదిలి గిరిగిరి బ్యారమాడి సామాన్లు తెచ్చిండు. గంగరాజు. ఇంటెనకనుంచే సామాన్లు అందుకుంది మమత. మామూలుగనే ఇంటి ముందటి కచ్చిండు గంగరాజు. కేశవులు ఎడ్లను పునుకుతూ తోలుకు పట్టిన గోమారును పీకుతండు.

సచ్చిండో గనీ నాకు పైసలు గావాలె. నీ మొకం చూసి ఇచ్చిన'' అన్నడు మల్లయ్య.

''అరే.... నేను వాన్ని రమ్మన్ననా.... నిన్ను ఇయ్యమన్ననా... నా ఇంటికి వచ్చి నన్ను బదునాం జేత్తవు. నేనే ఇప్పుడు నాలుగువందలకు మునిగిన'' గంగరాజు అన్నడు.

గంగరాజు చేతులెత్తుతుండని పూర్తిగా తెలిసిపోయింది మల్లయ్యకు. ఇప్పుడు కొద్దిగా జారవిడిచినా వట్టిదే... ఉన్న ఒక్క ఆధారం పోతదనుకున్నడు.

అదే ఆలోచనతో ఉన్నడు గంగరాజు. అది వెయిల బ్యారం. నేను ఎక్కడనుంచి కడత. రెండు మాటలు పడో రెండు మాటలు అనో ఇప్పుడే మొండికెయ్యాలె. అనుకుంటుండు.

''సూడు గంగరాజు... పిల్లగాండ్ల పరాశకం కాదు. కోశీరు దప్పితే మసీదు. ఇత్తననలేదని తడిబట్టలతో మసెదెక్కిత్త. అమీన్ కచీర్‌లో బొక్క బొక్కకు నీళ్లు వొపిత్త. నీ ఇంటి ముందట పొయ్యి పెడుత.'' అన్నడు గట్టిగా.

గంగరాజు మసీదు, అబాన్ కచీరు అనేసరికి గజ్జుమన్నడు. పైకి మాత్రం బింకంగా ''నేనేం జెయ్యాలె చెప్పు వాడు రాకనే పాయే.... '' అన్నడు. కొద్దిగా వెనక్కు తగ్గి మాట గుంజుతూ

గంగరాజు ఎనుకపట్టు పడుతుండని తెలిసిపోయింది మల్లయ్యకు. బలియ్యడానికి ఇదేసందు అనుకుని ''వాని కత నాకు సెప్పుకు. పైసలియ్యవు సరే! నీకు ఇంకో ఛాన్స్ ఇత్తనా నా ఎడ్లు నాకు గావలె. ఇచ్చిదాక ఇంట్లనే కూసుంట'' కజ్జకు దిగిండు

**నువ్వు వారం రోజులు ఇక్కడ పన్నా పంచాది తెగది. అందరూ మూతులు నాకేటోళ్లున్నరు. మొగన్ని మొత్తుమంటారు పెండ్లాన్ని ఎత్తుమంటరు. నీకు ఒక్కటే మార్గం జెప్పత. పంచాది లేదు. కొట్లాట లేదు. ఫలానా జాగల నీ ఎడ్లున్నయి. రాత్రో రాత్రి దంచుకపో...**

మల్లయ్య.

మమతకు భయం పుట్టింది. అయినా కేశవుల మీద నమ్మకం పోలేదు. రేపో మాపో వత్తడనే అనుకుంటుంది. ఇద్దరూ మల్లయ్యను బతిమలాడుకుని రెండురోజుల గడువు తీసుకున్నరు.

గంగరాజు సొక్కన్నపేటకు పోతనన్నడు. 'వత్తడు ఆగు... తిరుగుడు... వట్టిగైతదా... బస్సు కిరాయిలు'' అన్నది మమత. ఒకరోజు ఆగిండు గంగరాజు. కేశవులు రాలేదు.

ఇక ఆగలేదు గంగరాజు. సక్కగా సొక్కన్నపేట బస్సు ఎక్కిండు. జాడ జాడలు పట్టుకుంట ఇంటికి పోయిండు. కేశవులు లేడు. నేను ఫలానా అని చెప్పినా కూసుండుమన్నోళ్లు లేరు. నిలబడమన్నోళ్లు లేరు. గంగరాజు కండ్లకు రక్తమచ్చింది. కేశవులు భార్య చేతులకు మైదాకు పెట్టుకుంట మాటగూడా మాట్లాడలేదు. బయటకచ్చి జాడజాడలు తీసుకుంట ఊరంత తిరిగిండు గంగరాజు.

''వాడా...?'' అని కొందరు నవ్విండ్రు.

''బట్టి బాజిగాడు... యాడున్నడో'' కొందరు విసుక్కున్నరు.

''వాడు అన్నలల్ల తిరిగిండు పయిలం...'' కొందరు భయం చెప్పిండ్రు.

నోట్లో తడిలేక, తిండిలేక, రెండుమూడు చాయలు తాగి పొద్దుగూకేదాక తిరిగిండు గంగరాజు. 'ఇగో కనపడె... ఇప్పుడె పాయె... అంటరుగనీ కేశవులు కనవడలేదు. మరునాడు పట్టవగలు కావలి గాత్తె కల్లు దుకాణంలో దొరికిండు.

మొన్నటి మాట లేదు. మర్యాద లేదు. ఆ ధరకు ఎడ్లు అమ్ముడుపోలేదని మాత్రం చెప్పిండు. పైసలియ్యమంటే అమ్మినంక ఇత్తనంటడు. ఎడ్లను కొట్టియ్యమంటే కొట్టియ్యనంటడు.

''కేశవులూ.... నడుమ నన్ను ఇరికిత్తివి. నీ సొమ్ము తింటినా.... సోపతి జేత్తినా.... ఎన్నడిత్తవో చెప్పు.... ఆనాడువత్త''బతిమలాడుతున్నట్టు అన్నాడు గంగరాజు.

కేశవులు లెక్కజెయ్యనట్టే చూసిండు. '' ఎన్నడని చెప్ప... అమ్మిన్నాడు ఇత్త... అడ్డగోలు ధరపెట్టిన. పదిహేను వెయిలు ఎవడు పెడతడు....పటపటుమని అమ్మి నేను లాసుగావన్నా.....'' అన్నడు కోపంగా.

''ఐతే నాకేంది? నేను కొనమన్నానా.... నిన్ను రమ్మన్నానా... సుట్టమని పేరుజెప్పుకుని వత్తివి. నీకు తిండి వెట్టుడే తప్పా... నాకు అదేం తెల్వది. ఎడ్ల నన్న కొట్టియ్యి... లేకుంటే పైసలన్న ఇయ్యి, ఇచ్చే దాక నీ ఇంట్ల నుంచి జరుగ.'' కోపంగా అన్నడు గంగరాజు.

దుకాణంలో కల్లు తాగేటోళ్లు ఇది ఎప్పుడున్నదే గదా అన్నట్టు చూసిండ్రు. ఒకలిద్దరికి 'మీరే చెప్పండ్రి' అని చెప్పవోయిండు గంగరాజు. వాళ్లు పట్టించుకోలేదు. దాన్ని బట్టే కేశవులను అర్థం చేసుకున్నడు గంగరాజు.

''నీకు దమ్మున్న పని చేసుకో.... ఎడ్లు లెవ్వు...పైసలెవ్వు. ఎవలకు చెప్పుకుంటావో చెప్పుకపో....'' తెగేసి ముందుకునడిచిండు కేశవులు.

గంగరాజుకు నెత్తి తిరిగింది. అక్కడనే కూసున్నడు. కేశవులు పోయినంక నోరు తెరిచిండ్రు కల్లు తాగేటోళ్లు. ఏ ఊరు ఏంది కత? అని అన్నీ తెలుసుకున్నరు.

''వాన్ని ఎట్ల నమ్మినవయా....పట్టపగలు ఒంటిగ ఆడమనిషి కనవడితే మెడలు ఇరిసి నల్లపూసలు దోసుకపోతడు.'' ఒక వ్యక్తి అన్నడు.

''మనిషి మంచోడె ఉండె. నీతి మీదుండె. మాట మీద నిలవడుతుండె. ఇట్ల తయారయిండు'' ఒకలు అన్నరు.

కోపంగా గంగరాజు కేశవులు ఇంటికి పోయిండు. ''చెల్లే... ఇదేనా మర్యాద. పైసల్లెవట. ఎడ్లు లెవ్వట. ఇది పద్ధతేనా?'' అంటూ తన బాధను చెప్పుకోబోయిండు. కేశవులు భార్య తూరి తూరిగెది మింది. 'చెల్లెనట చెల్లె.... ఎవలుచెల్లె....చెల్లెను చూసి ఇచ్చినవా..? చెల్లె చెప్పితే ఇచ్చినవా? ఇంటికత్తె మర్యాద దక్కపోవాలె. అని గాయికెత్తుకుంది. మైదాకు చేతులను జూసి మంట పుట్టింది గంగరాజుకు.

అప్పటికి పొద్దుగూకింది. ఊరికి పోవాలంటే మనుసు ఒప్పుతలేదు. ఏదో ఒకటి తెగనిదే ఊరు ముకం సూడద్దనుకుంటుండు. కానీ ఇక్కడ తెగేటట్టు లేదు. ' ఎక్కడి చిక్కుల వడితిరా దేవుడా' అనుకున్నాడు గంగరాజు. కండ్లకు నీళ్లు తీసుకొని ఏడ్చిండు.

'ఈ రాత్రి ఎక్కడన్నా మలుసుకు పందాం... రేపు సర్పంచ్‌నో కులపెద్దలనో కలుద్దాం... ఊరే ఊరు. న్యాయం చెప్పేటోడు లేడా' అనుకొని ఒక సీస తాగుదామని కల్లు దుకాణంలకు పోయిండు గంగరాజు.

చీకటిపూట కల్లు దుకాణంల జనం బాగనే ఉన్నరు. రెండు రోజుల నుంచి ఊర్లె ఆగమాగం తిరుగుతున్నడు కావట్టి గంగరాజును కొందరు గుర్తు వట్టిండ్రు. 'అరె పాపం సుట్టమైపోయి దయ్యమైపట్టె' అని జాలిపడ్డరు. గంగరాజును తమతో కలుపుకున్నరు. ఏవేవో సలహాలిచ్చిండ్రు. ఏం జెయ్యలెనో చెప్పిండ్రు. కొందరు ఇత్తడన్నరు. కొందరు ఇయ్యనే ఇయ్యడన్నరు. గంగరాజుకు కొంతసేపు ధైర్నమత్తంది... కొంత సేపు భయమైతంది.

కొంతసేపటి తర్వాత ఒక వ్యక్తి గంగరాజును చీకట్లకు పిలిచిండు. ''నువ్వు వారం రోజులు ఇక్కడ పన్నా పంచాది తెగది. అందరూ మూతులు నాకేటోళ్లున్నరు. మొగన్ని మొత్తుమంటారు పెండ్లాన్ని ఎత్తుమంటరు. నీకు ఒక్కటే మార్గం జెప్పత. పంచాది లేదు. కొట్లాట లేదు. ఫలానా జాగల నీ ఎడ్లున్నయి. రాత్రో రాత్రి దంచుకపో...'' అన్నడు ఎడ్ల జాడ జెప్పుతూ.

గంగరాజుకు నిజమే అనిపించింది. రెండురోజుల కట్టం యాదికచ్చింది. కూరుకు రాత్రి దాటినంక ఎడ్ల తావుకు పోయిండు. మల్లయ్య రెండెడ్లుగాక ఇంకో ఎద్దున్నది. మల్లయ్య ఎడ్లు వారంకే దివాల్ తీసినయి. డొక్కలుతేలినయి.

మల్లయ్య రెండు ఎడ్లను ఇడుసుకున్నంక తన రెండురోజుల గోస, ఖర్చు యాదికచ్చి ఇంకో ఎద్దును గూడా ఇప్పిండు గంగరాజు. మూడుకు మూడును బలబల తెల్లారంగా ఊర్లెకు తోలుకచ్చిండు. మల్లయ్య రెండెడ్లను మల్లయ్యకు అప్పజెప్పిండు. భయానా వాపసు ఇయ్యిమన్నాడు.

ఈ రెండురోజుల్లో జరిగిన సంగతేమిటంటే గంగరాజు రాకపోయేసరికి మమత భయపడ్డది. 'నీ ఎడ్లల్లో మన్నువడ. ఎండనెరుగని నా మొగుడు సెంచరిల్లిండు. ఒగయాల్ల నా మొగుడు ఏమన్నా గావాలె.... నిన్ను టౌనుకు పట్టిత్త. పాణాన బతుకనియ్య' అని లొల్లి చేసింది. అదే కోపం మీదున్నడు మల్లయ్య భయానా లేదు ఏంలేదుపో అన్నడు.

'నేను ఇంకో ఎద్దును కొట్టుకచ్చింది నయమే అయింది. వాన్ని గోసపెట్టిద్దామనుకున్న. ఇప్పుడు పైసలిచ్చేదాక ఇయ్యను అనుకున్నాడు గంగరాజు. ఎద్దును కానరాని జాగల కట్టేసి కడుపు నిండ మేత ఏసిండు. కేశవుల కోసం ఎదురు చూస్తుండు.

అనుకున్నట్లే పొద్దుగూకే వరకు దిగిండు కేశవులు. వత్తవత్తనే మల్లయ్య దొడ్డిని చూసిండు. ఎడ్లు కనిపించినయి. ఏమూలనో కొద్దిగా ఉన్న భయం పొయింది. ఇంటికి పోను మొఖం లేదు. బజార్లనే కూసుండి గంగరాజును పిలిపించుకున్నడు. గంగరాజు మంటర మంట నోటికచ్చిన బూతు కక్కిండు. ఇంకో ఎద్దు సంగతి తెలువనే తెలవదన్నాడు.

చివరగా 'భయానా నాలుగు వందలు మొన్న తిరిగిన కర్చు వంద మొత్తం ఐదు వందలు... నన్ను మోసం జేసినందుకు ఇంకో ఐదు వందలు మొత్తం వెయ్యి రూపాయలిచ్చి నీ ఎద్దును నువ్వు కొట్టుకపో అన్నడు గంగరాజు.

కేశవులు బెదిరిచ్చిండు. కేసు పెడతనన్నడు. ఠాణాకు పట్టిత్తన్నడు. రాత్రికి రాత్రి మాయం జేత్తనన్నడు. సంపుతనన్నడు. అన్నలకు జెప్పుతనన్నడు. రకరకాలుభయపెట్టిండు.

అన్నీ విన్నక గంగరాజు ఒక్కటే మాట ' ఇత్తవు.... వెయ్యి ఇచ్చి కొట్టుకుపో... లేదంటవు.... నీ

దమ్మున్న పనిచేసుకో... యాడికంటే ఆడికి వచ్చి మాట్లాడుత' అని ఇంటికచ్చి పన్నడు.

రాత్రి, తెల్లారి ఎద్దుకోసం దొడ్లన్నీ గాలిచ్చిండు కేశవులు. ఎక్కడ జాడ పడలేదు. ఎదురైనోళ్లను అడిగిండు. ఎవలూ తెలవదన్నరు. నిజానికి తెలువది గూడా. అప్పటికే గంగరాజు కథ ఊరంతా ఎలిసి పాకింది. కేశవులను తిడుతున్నరు. గంగరాజు ఒక కంట ఎద్దును ఇంకో కంట కేశవులను చూసుకుంట తిరుగుతున్నడు.

తిరిగి తిరిగి కేశవులుకు దమ్ముకచ్చింది. గంగరాజు భయపడడని తెలిసిపోయింది. కడుపుల తల వెట్టి బతిలాడుకున్నడు. కేశవులు దిగివచ్చిండని తెలిసినంక గంగరాజు ఇంకా గట్టిపడ్డడు. రక్తం మరకలయిన వంద నోట్లే కండ్ల ముందుకదిలాయి.

సుట్టమని వచ్చి కడుపునిండ తిని నన్ను కుక్కగోస జేత్తవు గదూ! ఒక్కపైస తక్కువ లేదు. వెయ్యి రూపాయలు ఇచ్చి కొట్టుకపో... లేకుంటే నేనే అంగట్ల అమ్ముత. అన్నడు గంగరాజు.

కేశవులు బతిలాడిండు. గంగరాజు వినలేదు. ఏమైతే అయిందని కేశవులు ఇంటికి వచ్చి మమతను బతిమిలాడిండు

''చెల్లీ... రేపు దుబ్బాక అంగడి. ఎద్దును ఎనిమిది వెయిలకు కొన్న. రేపు అమ్మకుంటే లాసయిత. రేపు పొద్దుగూకే వరకు నీ పైసలు తెచ్చిత్త....''అన్నడు.

మమత కేశవులును ఇకారంగా చూసింది. ''అరిచేతులు పుండ్లు జేసుకొని కూడపెట్టుకున్న పైసను ఎత్తుకపోయినవు. మేమే దొరికినామురా నీకు... మా గోసే తలుగుతది. జరమచ్చిపన్నా ఉపాసమున్నా పైస ముట్టుటకు ధైర్నం రాలేదు....''అని ఏడ్చింది.

ఎవలూ వినరని తెలిసిపోయింది కేశవులుకు. ఎటు తిరిగినా ఎద్దు దొరకదనుకున్నడు. సక్కగ బస్సెక్కిండు. ఇంటికి పోయిండు. నాలుగు రోజుల దాక తిరిగి రాలేదు.

పొద్దుగల్ల వత్తడో...మాపటిల్లి వత్తడో అని కేశవుల కోసం ఎదురు చూస్తూ ఎద్దు తావులను మారుత్తున్నడు గంగరాజు. పొద్దు మావు గడ్డి వేసి ఎద్దును నిగనిగ జేసిండు.

ఒకనాడు ముసిముసి మబ్బుల వెయ్యి రూపాయలు తీసుకుని వచ్చిండు కేశవులు. పైసలు తీసుకొని ఎద్దును కొట్టించ్చిండు గంగరాజు. కేశవుల్ని సూత్తే ఎందుకో జాలి కలిగింది. ముందటి రుబాబు లేదు. మొఖం చిన్నగ జేసుకున్నడు. ఎద్దును కొట్టుకుని గుడ్ల నీళ్లు గుడ్ల కుక్కుకుని నడిచిండు.

గంగరాజుకు ఏదో బాధ మెలితిరిగింది. ''మనిషి మంచోడుండే'' అన్న ఊరోళ్ల మాటలు గుర్తుకచ్చినయి. ''అరే అన్యాయంగ పైసలు తీసుకుంటినా'' అనుకున్నడు. కానీ రెండు రోజుల గోస యాదికచ్చి వీనికి ఇట్లనే కావాలె అనుకున్నడు.

కేశవులు దూరమైనంక బాధ గూడా దూరమైంది. 'బాడుకావు... ఎందరి కొంపలు ముంచుతడో.... నేను పిరికోన్నయితే నాలుగు వందలకు నిలువూత ముంచుతుండె'' అనుకుంటా భార్యకు వెయ్యి రూపాయిలిచ్చిండు గంగరాజు.

''మంది కలకల మంచిదైతాది... ఎట్ల నరికిండు... వెయిల ముచ్చటనే చెప్పవట్టె...వీని బొంబోతుల ఇల్లు మునగ....'' అంటూ నోట్లను అందుకుని లెక్కపెడుతున్నదల్లా వికారంగా మొఖం పెట్టి భర్తను చూసింది మమత. అవి అందుకున్నప్పటి వెలుగు లేదు ఆమె మొఖంలో. ఆమె చేతులు వణుకుతున్నయి. కండ్లల్ల నీళ్లు తిరుగుతున్నయి. ముట్టని వస్తువేదో ముట్టినట్లు మొఖంలో అసహ్యం.

ఆమెలోని మార్పుకు కంగారు పడ్డ గంగరాజు నోట్లను అందుకుని చూసిండు. కింద నోట్ల మీద అక్కడక్కడ రక్తం మరకలు.

గంగరాజు గుండె బరువెక్కింది. అంతకంటే బరువుగా చూసింది మమత. కొంత సేపు ఇద్దరూ మాట్లాడుకోలేదు. తర్వాత మమతనే 'వీడు మీద మీదనే తిరుగుతడు. దాని చేతులల్ల పురుగులు పడచ్చు. వాళ్ల సొమ్ము మనకెందుకు?'' అన్నది బాధతో.

టక్కున మైదాకు పెట్టుకుంటున్న కేశవుల భార్య గుర్తుకచ్చింది గంగరాజుకు. ''అరే...మైదాకు పెట్టుకుంటే సోకులకు వెట్టుకుంటుందనుకున్న పుండ్లకనుకోలేదు'' గంగరాజు అన్నడు బాధగా...

మమత అందిచ్చిందో...గంగరాజు అందుకున్నడో... నోట్లను జేబులో వెట్టుకున్నడు. సైకిలి అడుక్కుని అడ్డదారిన కేశవులకు ఎదురుపోయిండు గంగరాజు. ఎగపోసుకంట వచ్చిన గంగరాజును చూసి కేశవులు నోరు తెరిచిండు.

వెయ్యి రూపాయిల్ని తీసి కేశవులకు ఇస్తూ ''మొగోళ్లం.... మనం ఎట్లనన్న తట్టుకుంటం. కాంప్రెషన్ మిషని మీద ఎర్రటి ఎండల ఆడోళ్లు తట్టుకోరు. యాకాశి మరునమని ఈతకొయ్యల్ల పడుతమా...? గుట్టపని బందువెట్టు... మల్లయ్య మా ఊరోడే... బయానా పైసలు ఎట్లనన్న ఊడతీత్త...'' అంటూ మొఖం సూడకంట ఎనుకకు తిరిగిండు గంగరాజు.

కేశవులు అట్లనే బీరిపోయిండు. గంగరాజు సైకిలెక్కుతూ ''కాలం లేదనే కైకిలి జేసుకుంటున్నం.... ఈ బోగర్ దందలో దిగి కైకిలిని గూడా కాకుంట జేసుకోకు....'' అన్నడు.

సైకిల్ రువ్వడి మీద పోతంది... కేశవుల కండ్ల పొంటి నీళ్లు గారుతున్నయి. ■

